వృదయం

ఆదివారం, నవంబర్ 16 , 2025

# వృద్ధుల పట్ల గౌరవంతో వ్యవహరించాలి




మహబూబ్ నగర్ నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): వృద్ధులను గౌరవించటంలో మనందరం బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై నిర్వహించిన 'అవగాహన ర్యాలీ' ని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి ప్రసంగించారు. వృద్ధుల పట్ల గౌరవంగా, దయతో వ్యవహరించాలని, వారి అవసరాలను అర్థం చేసుకోవాలని, వారి మానసిక స్థితిని గ్రహించి మసలుకోవాలన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద వృద్ధుల పట్ల వ్యవహరించాల్సిన ప్రవర్తనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అదనపు ఎస్పీ రత్నం,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డిఎంహెచ్ఓ కృష్ణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, రాజసింహుడు, కోటిరెడ్డి, నాగేంద్రస్వామి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకై భద్రత చర్యలు తీసుకోవాలి.

– జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ 15 నవంబర్ (వు దయం ప్రతినిధి): జిల్లాలోని రహదారులపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు .శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి తో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, అర్&బి శాఖల అధికారులతో జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర రహదారులు, నేషనల్ హైవే 167, 44 లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులపై అవసరమైన అన్ని చోట్ల వేగాన్ని నియంత్రించే రంబుల్ స్ట్రిప్ లు, స్పీడ్ బ్రేకులు, వేగానికి సంబంధించిన సైన్ బోర్డ్ లు, బ్రిడ్జిల వద్ద బ్రిడ్జి గోడకు స్టిక్కర్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని. సర్వీస్ రోడ్లలో లైట్లు, రోడ్ల రిపేర్లు చేయాలని. బాలానగర్, మూసాపేట బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపధ్యంలో వాహనదారులకు సర్వీస్ రోడ్లలో పోవడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని. నేషనల్ హైవే 44, 167 లపై మీడియన్ ప్లాంటేషన్ కు రకరకాల పూల మొక్కల ను పెట్టాలని అన్నారు. బాలానగర్, మూసాపేట, దివిటిపల్లి వద్ద కొనసాగుతున్న రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లలను మరమత్తులు చేయాలని, జిల్లాలో ఎక్కడ రోడ్డు వల్ల ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకుండా గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో ఎస్.పి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈ ఈ, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్, ఆర్.టి.సి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తాం....

– మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి
– జిల్లా మధ్యాహ్న భోజన ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్




పెద్దపల్లి నవంబర్ 15(వృదయం ప్రతినిధి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమయం కొనసాగిస్తామని మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల రమేష్ అన్నారు. శనివారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వాలు మారిన తలరాత మారడం లేదని, సమస్యలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి తప్ప సమస్యల పరిష్కారానికి ఏ ప్రభుత్వం కృషి చేయడం లేదని, తద్వారా మధ్యాహ్న భోజన కార్మికుల బ్రతుకులు అగమ్య గోచారంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మధ్యాహ్న భోజన వర్కర్లకు సరైన న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నైనా మా సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతోందని అనుకున్నామని, కానీ రెండు సంవత్సరాలు గడిచిన మా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. మా ప్రధాన సమస్యలు అంగన్వాడీ సెంటర్లలో నిత్యావసర సరుకులు ఎలా ఇస్తున్నారో మాకు కూడా అలాగే నిత్యావసర సరుకులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వర్కర్లను కార్మికులుగా గుర్తించి నెలకు పదివేల రూపాయల గౌరవ వేదం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలపై సానుకూలంగా స్పందించి పాఠశాలలలోని పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించే వరకు నేటి నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల యశోద, రాధమ్మ, లావణ్య, కళావతి, జుబేదా జిల్లావ్యాప్తంగా ఉన్న మహిళా భోజన కార్మికులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడితో ఎమ్మెల్యే భేటీ



నిజాంసాగర్, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో హైదరాబాద్ లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు శుక్రవారం భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేయడమే కాకుండా ఈ విజయంలో మహేష్ కుమార్ గౌడ్ కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదేవిధంగా పనిచేసే పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీని పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో అద్వైత.



ఖానాపురం, నవంబర్ 15 (వృదయం ప్రతినిది): మండలంలోని రాగంపేట గ్రామపంచాయతీని పాఠశాలను ఎంపీడీవో వనపర్తి అద్వైత సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు, పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవోను గ్రామ కార్యదర్శి మాలత శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నవీన, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి పత్తి కొనుగోలు నిలిపివేత



లక్షెట్టిపేట, నవంబర్ 15 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ పిలుపు మేరకు పత్తి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 17 నుంచి ప్రైవేట్, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వర్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి కొనుగోలు కోసం రైతులు పత్తిని మార్కెట్ కు తరలించి ఇబ్బందులకు గురి కావద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గా పెండెం వెంకటరమణ పదవీ బాధ్యతల స్వీకరణ



సూర్యాపేట నవంబర్ 15(వృదయం): సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పెండెం వెంకటరమణ శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా పదవీభాధ్యతలు స్వీకరించారు.గతం లో ఈయన ఖమ్మం జిల్లాలో ప్రోగ్రామ్ అధికారిగా పనిచేసి పదోన్నతిపై సూర్యాపేట జిల్లాకు బదిలీపై వచ్చారు.జిల్లా వైద్య శాల డాక్టర్లు ప్రోగ్రామ్ అధికారులు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు రజక కులస్తుల వనభోజనాలు.

కోదాడ నవంబర్ 15 (వృదయం): కోదాడ పట్టణం లోని రజక కుల బంధువులు కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నేడు వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రజక కుల పెద్దలు తెలిపారు.పట్టణం లోని రజక కులస్తులందరూ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు

– విద్యార్థులకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అండ
– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ నవంబర్ 15(వృదయం ప్రతినిధి): ప్రమాదానికి గురైన సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, వైద్య సేవలపై నిరంతరం వైద్యులతో పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రమాదానికి గురై సర్జరీ అనంతరం చికిత్స పొందుతున్న నందు చరణ్, తేజ విద్యార్థులను డీఈఓ రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయకులతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం పరామర్శించి వారికి ధైర్యం కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థుల కలెక్టర్ సూచించారు. ప్రమాద వివరాలను విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలు తీసుకురావడానికి ఎవరు పంపారు, ఎవరెవరు వచ్చారు అనే సమాచారాన్ని కలెక్టర్ నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి విషయాలను తెలుసుకున్నారు. చికిత్స అనంతరం డిస్చార్జ్ అయిన తర్వాత విద్యార్థులకు ప్రత్యేక బోధనలను అందించాలని డిఈఓ రమేష్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివ అనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలని డిఈఓ, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, డిఎంహెచ్ఓ రవి నాయక్, జిల్లా ఆసుపత్రి వైద్యులు రోహిత్ ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజా నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు




మహబూబ్ నగర్ 15 నవంబర్ (వృదయం ప్రతినీధి): గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్, బోయపల్లీ , మహబూబ్ నగర్ లో శనివారం "జన్ జాతీయ గౌరవ దివస్" పురస్కరించుకొని ఆదివాసీ ప్రజా నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆన్లైన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. భగవాన్ బిర్సా ముండా చేసిన త్యాగాలను పోరాటాలను తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ పీఎం జన్ మన్ దర్తీ ఆభా కార్యక్రమం ద్వారా గిరిజనులకు వారి అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయలు విడుదల చేయడం జరిగిందని. వీరికి విద్య, ఆరోగ్యం, త్రాగునీరు ఉపాధి అవకాశాలు, విద్యుత్, నివాస గృహాలు, రహదారులు, వ్యవసాయం మొదలగునవి ఏర్పాటు చేయడం జరిగినదని ఇక ముందు కూడా గిరిజనులకు అభివృద్ధి కొరకు కావలసిన నిధులు ఖర్చు చేయడం జరుగు తుందని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మహబూబ్ నగర్ కె. జనార్ధన్ , జిల్లా ప్రభారి ప్రదీప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ జమీల్, ఎటిడిఓ ఆర్. చిన్యనాయక్ మరియు ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం లు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్.



మధిర,నవంబర్15,(వృదయం ప్రతినిధి): మధిర కోర్టులో శనివారం నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం విశేష స్పందన పొందింది. కార్యక్రమానికి మధిర కోర్టు న్యాయమూర్తి దీప్తి వేముల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాల ప్రమాదాలను గుర్తు చేస్తూ,ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, డేటా చోరీ, ఆర్థిక మోసాలు,సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు డిజిటల్ భద్రతకు సంబంధించిన మౌలిక జ్ఞానాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్ ఓటిపి ఆధారిత మోసాలు,యూపీఐ బ్యాంకింగ్ ఫ్రాడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితులలోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ నేరం ఎదురైన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని,ఆలస్యం చేస్తే నష్టాన్ని తిరిగి పొందటం కష్టమవుతుందని వివరిస్తూ ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ జన్ను భద్రయ్య,న్యాయవాదులు బోజెడ్ల పుల్లారావు,వాసంశెట్టి కోటేశ్వర రావు,డి.జగన్ మోహన్ రావు, కె. రమేష్, విజయ్, జే రమేష్,సతీష్, రమేష్ మరియు వి.మధురి తేజ పాల్గొనడం జరిగింది.

# ఫ్యాక్స్ చైర్మన్ ను పరామర్శించిన జువ్వడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 15 (వృదయం ప్రతినిధి) ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సాయిని సత్యనారాయణ మాతృమూర్తి సాయిని కళావతి ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు శనివారం తిమ్మాపూర్ గ్రామంలో గల సత్యనారాయణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు



ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల ప్రకాష్ లింగాల హరీష్ పోడేటి దేవయ్య మానం బుజంగా రావు కడారి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలి

**-జాతీయ కమిషన్, సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్ కుమార్.**



బెజ్జూర్ నవంబర్ 15, (వుదయం ప్రతినిధి ): షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని జాతీయ కమిషన్, సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, లవ్ కుశ్ కుమార్ అన్నారు. శనివారం అధికారిక పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ. డి. సురేష్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సత్యజిత్ మండల్ లతో కలిసి జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల సందర్శించి షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సంక్షేమం, వసతి గృహ సదుపాయాలు, విద్యా ప్రమాణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. దళిత అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కు విశేష అధికారాలను అందించారని, తద్వారా అణగారిన వర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలు మహా అన్నదానం



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 15: (వుదయం ప్రతినిధి): కార్తీక మాసం ప్రారంభ దశలో అయ్యప్ప మాల దీక్ష ధరించి 41 రోజులు పాటు ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి చివరి రోజు గురు స్వాములుతో అయ్యప్పలు ఇరుముడి కట్టించుకున్నారు. పులా మాలలతో ఇరుముడి తలపై పెట్టుకొని శబరిమలై వస్తున్నాము అంటు నినాదాలు చేస్తూ రాజపురం గ్రామ అయ్యప్ప స్వాములు బయలుదేరినారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో పలువురు అయ్యప్ప మాల ధరించి సాయిబాబా మందిరంలో పీఠం ఏర్పాటు చేసుకొని 41 రోజు దీక్ష చేసి చివరి రోజు శనివారం నామవరం గ్రామంలో గల శివాలయంలో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 600 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జోగు సత్యం, పైడమర్ల సురేష్ రెడ్డి,జయప్రకాష్ రెడ్డి,వెంకటకృష్ణ రెడ్డి,వంగల సత్యం,నాగేశ్వరావు,రామిశెట్టి కృష్ణ,మాడురు గౌతమ్ జిగురు రాము,పెద్ది వెంకటేశ్వరావు,వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వైద్య వ్యర్థాలు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమైనది

**-బయోమెడికల్ వ్యర్థాలను ధర్మా అండ్ కంపెనీ ద్వారా తరలించాలి**
**-వైద్యఆరోగ్య, పబ్లిక్ హెల్త్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వెటర్నరి శాఖలు మరియు మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశం**




సిద్దిపేట, 15 నవంబర్ (వుదయం ప్రతినిధి): శనివారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో వైద్యఆరోగ్య, పబ్లిక్ హెల్త్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వెటర్నరి శాఖలు మరియు మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు మరియు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ఆరోగ్య పరీక్ష కేంద్రాల ద్వారా వెలువడే బయోమెడికల్ వ్యర్థాలను ధర్మా అండ్ కంపెనీ ద్వారా తరలించాలని, వ్యర్థాల తరలింపుకు సంబంధించి ఆసుపత్రులపై ధరల భారం పడకుండా స్పష్టమైన మార్గదర్శకాల కొరకు పై అధికారులు నివేదికను పంపించాలని తెలిపారు. వ్యర్థాల తరలింపుకు సంబంధించి ధరలపై మినహాయింపు కోరగా పలువురు డాక్టర్లు కోరగా అందుకు సంబంధించి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని ఐఎంఏ సంఘాలకు సూచించారు. ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు కేవలం ప్రాథమిక వైద్య సేవలను అందించడం వరకు మాత్రమే పరిమితమని, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు మెడికల్ వెస్టేజ్ లను ప్రతి రోజూ చెత్తను సేకరించే వాహనాలకు ఇస్తున్నట్లుగా దృష్టికి వచ్చిందని అలాంటి వారీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వేస్టేజ్ బడ్జెట్ కోరుతూ ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ధనరాజ్, గజ్వేల్ మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ , పబ్లిక్ హెల్త్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వెటర్నరి మరియు మున్సిపల్ కమిషనర్లు, ఐఎంఏ ప్రతినిధులు, ధర్మా అండ్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఎంఈవో శైలజ

లక్షెట్టిపేట, నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) క్రీడల తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి శైలజ అన్నారు. శనివారం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల ఆధ్వర్యంలో అండర్ 14 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలికల జోనల్ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు క్రీడ ల్లో రాణించాలన్నారు. క్రీడలతో విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి అని అన్నారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24, 25, 26 పెద్దపల్లి జిల్లా ధర్మారంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి రామ్మోహన్, ఎస్జీఎఫ్ కార్యదర్శి వెంకటేశం, ఉపాధ్యాయులు రాజా, కొంజర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# వేంకటేశ్వర స్వామి బాలాలయ ప్రతిష్ఠాపన



బెజ్జూర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోఆర్ ఆర్ ఓ క్యాంప్లో గల వేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ రామచంద్ర జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో బాలాలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ గోదా, లక్ష్మీ అమ్మవార్లతో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు భగవత్ బంధువులందరూ సహకరించాలని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భవ్యమైన వెంకటేశ్వర స్వామి నూతన మందిర నిర్మాణానికి సహకరిస్తామని అన్నారు.

# కోదాడ లో చింతా బాబు జన్మదిన వేడుకలు



కోదాడ, నవంబర్ 15(వుదయం ప్రతినిధి): కోదాడ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దక్షిణ జిల్లాల అధ్యక్షులు చింతా బాబు మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగ. ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ, రాష్ట్ర నాయకులు పిడమర్తి వెంకటనారాయణ, కోదాడ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని తదితరులు పాల్గొన్నారు

# యువజన ఉత్సవాలను విజయవంతం చేయండి



సిద్దిపేట, 15 నవంబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో ఈనెల 18న జరిగే యువజన ఉత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా యువజన సంఘాల ప్రతినిధులను జిల్లా యువజన క్రీడా అధికారి జంగపల్లి వెంకట నరసయ్య కోరారు.. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే యువజన వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి యువజన వారోత్సవం మరియు సైన్స్ మేళా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.. యువజన సంఘాల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమం అయినా చేపట్టవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని యువకులకు ప్రతిభ పాటలను వెలికి తీసి కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు... ఇకలోత్సవాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారిని అనంతరం రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు పోటీలలో పాల్గొనాలని ఆసక్తిగల ఔత్సాహికులు తమయొక్క పేర్లను జిల్లా క్రీడా శాఖ లో నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహీతలు డాక్టర్ నరసింహులు, వలస సుభాష్ అధికం రాజు, తిప్పర్తి కృష్ణ, చేకూరి విజయ్, వంశీ స్వామి తదితరులు పాల్గొన్నారు.., అనంతరం ఇటీవల డాక్టర్డాక్టరేట్ పొందిన నరసింహులుకు క్రీడా శాఖ అధికారి జంగపల్లి వెంకట నరసయ్య యువజన సంఘాల సభ్యులు పక్షాన ఘనమైన సన్మానం చేశారు

# ఎవరికోసం నిర్మాణం అపుతున్నారు వార్తకు స్పందన


వుదయం
Adilabad 26 Oct 2025 Page 7
https://epaper.voodayam.com/clip/106422
ఆదిలాబాద్ 7

ఎవరికోసం టాయిలెట్స్ నిర్మాణం ఆపుతున్నారు

బెల్లంపల్లి, నవంబర్15 (వుదయం ప్రతినిధి): ఎవరికోసం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మానం అపుతున్నారు అని గత నెల 25 న వుదయం దిన పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి రెండు రోజులుగా నిర్మాణం చేపడుతున్నారు. దింతో వుదయం పత్రికకు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# బెజ్జూర్ లో శ్రీ భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు




బెజ్జూర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం నందు శ్రీ బిర్స ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ మండల అధ్యక్షులు కొరెత తిరుపతి మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు స్మరించుకుంటూ భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది. ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయని, ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిడం సక్కరం, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం బక్కయ్య, కొలవార్ ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, కొలావార్ జిల్లా యువజన అధ్యక్షులు మెడి సతీష్, ప్రచార కార్యదర్శి కొరెత లలాయ, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్యామ్ రావు, కార్యవర్గ సభ్యులు కుర్సింగ శంకర్, పెద్దల శకర్, పోర్వేటి సర్దాజి, మల్లేష్, తోగయ, సిడం షణ్ముఖ, నాయిని స్వామి, కొలవార్ జిల్లా సహాయక కార్యదర్శి పోల్క వెంకటేష్ మరియు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పంచాయతీ కార్యదర్శులు పేథం తుక్కరం, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగంతో ప్రమాదకరంగా యువత భవిష్యత్తు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**




కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) మాదకద్రవ్యాల ప్రమాదకరంగా యువత భవిష్యత్తు మారిందని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు అన్నారు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో పలాస వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో డ్రగ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు విచ్చేసి మాట్లాడుతూ గంజాయికి అలవాటు పడి విద్యార్థులు యువకులు చదువు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని ఒకసారి దీనికి బానిసైన తర్వాత దానిని సంపాదించడానికి ఎంతటి ఆకృత్యాలు నేరాలు చేయడానికి అయినా వెనుకాడబోరన్నారు డ్రగ్స్ తో పాటు గుట్కా గంజాయి మాదక ద్రవ్యాలు సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని సూచించారు నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తప్పుడు దారిలో వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు మరకద్రవ్యాల వినియోగం చట్టరీత్య నేరమని మారకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ జంక్షన్నేన్సస్ చట్టని రూపొందించింది అన్నారు ఈ గంజాయి అమ్మిన కొన్న పండించిన చట్టపరంగా కఠినంగా శిక్షించబడతారని గంజాయి సమాజాన్ని కబలిస్తున్న తరుణంలో దాని నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం డ్రగ్స్ అలవాటుతో యువత జీవితం చిత్తు అవుతున్న దానిపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నాటక ప్రదర్శన చూపురులను ఎంతగానో ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో కోట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నాయకులు, పిడుగు సందయ్య నగునూరి గంగాధర్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కులాస వ్యవసాయ కళాశాల ఉపన్యాసకులు రత్నాకర్ అర్చన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ నవంబర్ 15(వుదయం జిల్లా ప్రతినిధి) :నల్లబెల్లి మండలం గోవిందాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో, రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని తొందరగా తూకం వేసి రైస్ మిల్లులకు పంపాలన్నారు. రైతులు తమ ధాన్యంపై టార్పాలిన్స్ కవర్స్ కప్పే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి వారి అకౌంట్లో తొందరగా డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. క్రమపద్ధతిలో తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని రైతులు నియమాల ప్రకారం.. తేమ శాతం వచ్చేలా చూడాలని సూచించారు. ధాన్యాన్ని ప్యాడి క్లీనర్లలో శుభ్రం చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఏఓ అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘానికి గేటు వితరణ చేసిన మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్



నర్సంపేట నవంబర్ 15 వుదయం (ప్రతినిధి): నర్సంపేట సర్వాపురం పద్మశాలి సంఘానికి మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్ గేటును వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ ఆధ్వర్యంలో కార్యవర్గంతో పాటు సంఘం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పెండెం శివానంద్ మాట్లాడుతూ సర్వాపురం పద్మశాలి సంఘం సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకోవడం సంతోషంగా ఉందని, ఐక్యమత్యంతో ఉంటే ఎటువంటి విజయాలనైన సాధించవచ్చని సర్వాపురం పద్మశాలి సంఘం నిరూపించిందని పొదుపు సంఘం, చిట్టి ల ద్వారా సర్వాపురం పద్మశాలి సంఘం లాభాల బాటలో నడుస్తున్నందుకు అధ్యక్షులు కూచన రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో సర్వాపురం పద్మశాలి సంఘం ముందుందని సర్వపురం అధ్యక్షులు కూచన రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే సుభాష్, జడల శ్రీనివాస్, గొల్లపల్లి మల్లేశం, కూచన రాజు, బిట్ల మనోహర్, తక్కలపల్లి సోమేశ్వర్, సామల కొమరయ్య, ఎల్లేశం, నరేందర్, వేణు, బండారి నాగరాజు, సామల రాంశ, కుసుమ శంకర్, అందే వెంకటేశ్వర్లు మాచర్ల రవేష్, కుసుమ కుమారస్వామి, కన్న గణేష్, శ్రీనివాస్,

# నవంబర్ 2 జరిగే నాయక పోడు యువగర్జనను విజయవంతం చేయండి

**– ఆదివాసి తెగల జేసి చైర్మన్ చుంచు రామకృష్ణ**



దమ్మపేట అక్టోబర్ 30 (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం మందలపల్లి లో భద్రాద్రికొత్తగూడెం, జిల్లా నాయకపోడు సేవా సంఘం సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి జోడో యాత్రలో భాగంగా ఆదివాసీ 9 తెగల జేఏసీ ఛైర్మెన్ చుంచు రామకృష్ణ, హాజరై నవంబరు 2 వ తేదీన అశ్వారావుపేట లో జరిగే మహిళల సాధికారిత అభివృద్ధి సదస్సు కు ఆదివాసీ నాయకపోడు మహిళలు అందరు హాజరయ్యే విధంగా మీరంతా సహకరించగలరని కోరుతూ దమ్మపేట మండల కేంద్రంలో నవంబర్ 2న జరిగే నాయకపోడు యువగర్జన కార్యక్రమానికి,9 తెగల జేఏసీ కి మరియు స్థానికంగా ఉన్నటు వంటి మాతృసంఘమైన రిజిస్టరు నం:141/2015, నాయకపోడు మండల, జిల్లా సంఘాలకి ఏవిధమైన సంభందం లేదని కొందరు స్వార్ధపరులు, స్వప్రయోజనాల కోసం , వేరే గిరిజన సంఘమైన,తుడుం దెబ్బ, లో పనిచేనస్తూ ,నాయకపోడు యవగర్జన"పేరుతో లంబాడాలను యస్, టీ, జాబితా నుండి తొలగించాలని, నాయకపోడు దేవతల ఊరేగింపు పేరుతో నాయకపోడు జాతిని మోసగించే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేస్తున్నాము.

కావున నాయకపోడు లపెద్దలు,మేధావులు,ఉద్యోగులు, విద్యావంతులు,యువతీ యువకులు, సంఘ బాద్యులు మోసపోవద్దని,ఇలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమం చేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, సోమిని శివశంకర ప్రసాదు,తాళ్ళ దుర్గయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బోగి వీరస్వామి, రావుల శ్రీనివాసరావు, దమ్మపేట అశ్వారావుపేట మండల అధ్యక్షులు, రావుల రామకృష్ణ, నారం సీతారాం సింగ్, సంఘ బాద్యులు పాశం ప్రసాదు, పాశం వెంకటేశ్వరరావు, గద్దం వెంకటేశ్వరరావు, కాసిని శ్రీనివాసరావు,గుల్లా రాంబాబు,మొగిలి వెంకటేశ్వరరావు, ఆదివాసీ విద్యార్థి జేఏసీ, రాష్ట్ర మహిళా శక్తి ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# 14 ట్రాక్టర్ల వరి ధాన్యం వరద పాలు

**– ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి రైతు బలేరావు ఆదిత్య ఆవేదన**



హనుమకొండ, అక్టోబర్ 30(వుదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన రైతు బలేరావు ఆదిత్యకు తీవ్ర నష్టం జరిగింది. అప్పులు తెచ్చి కష్టపడి సాగు చేసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టగా, బుధవారం ఉదయం నుండి కురుస్తున్న అకాల వర్షం కారణంగా 14 ట్రాక్టర్ల వరి ధాన్యం వరదలో కొట్టుకుపోయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది కష్టపడి సాగు చేసి, పెట్టుబడులు పెట్టిన ధాన్యం నీటమునిగిపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఋణాలు తీసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేశాను అని ఇప్పుడు అంతా నీటిలో కలిసిపోయింది కుటుంబం ఎలా పోషించాలో అర్థం కావడం లేదు" అని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. ఘటనపై స్పందిస్తూ ప్రభుత్వం వెంటనే రైతులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, రుణ మాఫీ వంటి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గద్వాల మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు!



గద్వాల అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని జమ్మిచేడు 4వ వార్డు కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో ఇప్పటికీ మురుగు కాలువ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇండ్ల నుండి వెలువడే వ్యర్థ నీరు వర్షపు నీరు రోడ్డు మీదకు వచ్చి నిలిచిపోతుందన్నీ ఫలితంగా రోడ్లపై ఎప్పుడూ మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపించడం వాహనదారులు పలుమార్లు జారి పడడం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్ని మురుగు కాలువ లేకపోవడంతో నీరు ముందుకు వెళ్లలేక పందులు ఆనీటిలో ఆవాసం ఏర్పరచుకుంటున్నాయి దోమలు ఈగలు విపరీతంగా పెరిగి చిన్న పిల్లలు వృద్ధులు జ్వరాలతో బాధపడుతున్నారు. స్కూల్‌కి వెళ్లే పిల్లలు కూడా రోడ్ల మీద నడవలేక ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గతంలోనే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. తాజాగా జమ్మిచేడు 4వ వార్డు కాలని వాసులు గద్వాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేసి, డ్రైనేజీ మురుగు కాలువ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

# విజయవంతంగా ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం




దమ్మపేట అక్టోబర్30 (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గం,దమ్మపేట మండలం ,గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు మరియు మద్యం సేవించే ఉచిత పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయుటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# తహసిల్దార్లతో వీసీ తీసుకున్న రెవిన్యూ అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి): అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ భారీ వర్షల కారణం గా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల కంట్రోల్ రూమ్ తనిఖీ చేసి తహసిల్దార్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. మూసాపేట్ మండలం నుంచి తహసీల్దార్ లతో వీసీ తీసుకున్నారు. కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చెరువులు, కాలువలు పరిశీలించాలని, నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నపుడు రోడ్డు ను ఇరు వైపుల ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ గాని బారికేడ్ గాని ఉంచి అటు వైపు ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు.

# దేవాదాయ శాఖకు విజ్ఞప్తి అల్లంపూర్ ఆలయా శోభ తిరిగి చిగురించాలి



అలంపూర్ అక్టోబర్ 29 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ లో అలంపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగులాంబ ఆలయ ప్రతిష్టను కాపాడలని దేవాదాయశాఖ కమిషనర్ ని ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి విన్నావించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా పేరుగాంచిన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర, నవబ్రహ్మ ఆలయాలు మన నియోజకవర్గానికి ఆధ్యాత్మిక శోభను రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి.

ఈ క్షేత్రం రోజురోజుకూ నిండు పున్నమిలా వెలుగొందాలని ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని ప్రతి భక్తుని ఆశ అయితే ఇటీవల ఆలయ పరిపాలన టెండర్ల నిర్వహణలో కూరగాయల సరఫరా అంశంలో చోటుచేసుకున్న పరిణామాలు విచారకరం అనేక తప్పిదాల కారణంగా కులమత వివాదాల రూపంలో ఆలయాల గౌరవానికి నష్టం కలగడం మా అందరినీ తీవ్రంగా బాధిస్తోంది.

అలంపూర్ జోగులాంబ అనగానే ప్రజల మనసులో ఒక మహిమాన్విత ప్రదేశం ఆధ్యాత్మికతకు కేంద్రం అనే భావన కలగాలి కానీ ఇటీవ పరిస్థితులు ఆ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి.

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారి ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సింది పోయి ఒక వర్గంతో కలిసి ఆలయ ఆవరణలో మీడియా సమావేశాలు పెట్టడం టెండర్లపై పక్షపాత లేఖలు తీసుకోవడం ఉద్యోగులు కూడా వారి ఉద్యోగ నియమావళికి విరుద్ధంగా ఆలయం బయట నిరసనలు చేయడం వంటి ఫోటోలను వారే సామజిక మధ్యమాలో పోస్ట్ చేయడం ఆలయాల పవిత్రతకి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయి మేము అలంపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులం ఈ పరిణామాల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

ఆలయ గౌరవాన్ని కాపాడే దిశగా ఈ వివాదాలకు ముగింపు పలికేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఆలయాల శోభ తిరిగి చిగురించాలి ఆధ్యాత్మిక వాతావరణం పునరుద్ధరించాలి అనేదే మా అభ్యర్థన అని తెలియజేశారు.

# విజయవంతమైన కంటి చికిత్స శిబిరం...



నాగర్ కర్నూల్ అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గురువారం నాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పోరగాల 13 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు,సుకుమార్ రెడ్డి,నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలకు మళ్లీ వరద...

**– రాజగోపురంలో దుర్గామాతకు పూజలు**



పాపన్నపేట, 29 అక్టోబర్, (వుదయం ప్రతినిధి ): మెదక్ జిల్లాలోని ఏడుపాయలకు మళ్లీ వరద తాకిడి పెరిగింది. సింగూరు ప్రాజెక్టు నుంచి 12,000 క్యూసెక్కుల నీరు వదలడంతో ఏడుపాయల వనదుర్గా మాత దేవస్థానం ముందు నుంచి మంజీరా ప్రవాహం పెరగడంతో దేవస్థానం అధికారులు రాజగోపురంలో వనదుర్గా మాత ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. దీంతో భక్తులు రాజగోపురంలోనే దుర్గమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లిస్తున్నారు. ప్రధాన దేవాలయానికి వెళ్లేదారిని ఆలయ సిబ్బంది, స్థానిక పోలీసులు మూసివేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**– పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు**



చెన్నరావుపేట అక్టోబర్. 30 ( వుదయం ప్రతినిధి. ): నెక్కొండ మండలంలోని నర్సంపేట మియోజవర్గంలోని నెక్కొండ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పర్యటించారు.తుఫాన్ ప్రభావంతో నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరగడంతో బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అదే విధంగా పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు పర్వతగిరి మాజీ జడ్పీటీసీ సింగులాల్ తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ ఎంపీడీఓ యాసం లావణ్య aeo లు ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి దుడిమెట్ల కొమురయ్య బొమ్మేరా బోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సింగం ప్రశాంత్ చల్లా పాపిరెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ షైక్ యాకుబ్ పాషా గుంటుపల్లి ప్రభాకర్ రావు ఎదునూరిప్రభాకర్ దుడిమెట్ల రాజు రావుల రాజు బాధవత్ సూర్య నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయంలో కోటి సోమవార, దత్తాత్రేయ అభిషేక పూజలు, కార్తీక దీపారాధన...



నాగర్ కర్నూల్ అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీక గురువారం నాడు శ్రావణ నక్షత్రంలో పరమశివునికి అభిషేక పూజలు, దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకలు,అర్చనలు ,కార్తీకదీపరాధన వైభవంగా భక్తులచే నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కండాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రం ఉన్న రోజు పరమశివునికి ప్రత్యేక కోటి సోమవార అభిషేకాలు,పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిరోజు విశిష్ట పూజలు సామూహిక కార్తీకదీపం ఆకాశదీపోత్సవం వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల కృష్ణ, రమాదేవి, శారద శ్రీనివాసులు, కమలమ్మ, సుధాకర్ రెడ్డి, శ్రీలత పోల నాణ్యం, శ్రీలక్ష్మి, కరుణశ్రీ, స్వామి,పాండు,పుల్లయ్య,సుజాత,రాజు,యాదమ్మ,కిశోర్, చెన్నయ్య ,రేణుక, విజయ్ కుమార్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయులు సయ్యద్ రఫీయోద్దీన్ మృతి



నాగర్ కర్నూల్ అక్టోబర్ 30(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ రఫీ యొద్దిన్ గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ తర్వాత చికిత్స పొందుతూ మృతి చెందారు. సయ్యద్ రఫీ యుద్దీన్ ఉపాధ్యాయ సంఘంలో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మదర్సా ఇస్లామీయ ఫజల్ ఉల్ ఉలూం పాఠశాల ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. నాగర్ కర్నూల్ వక్ఫ్ బోర్డు కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మృతి పట్ల పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యా అభిమానులు, విద్యార్థులు ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్నితెలిపారు.

# ఎస్సీ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీగా రాజేష్



జన్నారం, అక్టోబర్ 30(వుదయం విలేకరి) టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కత్తెరపాక రాజేష్ నిమతులయ్యారు. గురువారం హైదరాబాదులో ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు నగరిగిరి ప్రీతం నుండి జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన రాజేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాజేష్ ను కోరారు. తనను ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించడం సంతోషంగా ఉందని రాజేష్ అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి మండల కేంద్రంలో కొండయ్యపల్లి గ్రామంలో గొల్లపల్లి మండల కేంద్రంలో (ఏఎంసి) రాపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం ప్రత్యక్షంగా సందర్శించి, కొనుగోలు కేంద్రాల పని తీరును సమగ్రంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిష్పాక్షికంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు అలాగే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వల్లో ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు రైతులు సౌకర్యంగా సమస్యలేమీ లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునే విధంగా ప్రతి కేంద్రంలో అవసరమైన సిబ్బంది తూకం పరికరాలు టైంలైన్స్‌ను ఖచ్చితంగా పాటించాలని సూచించారు ఈ సందర్శనలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి డిసిఓ మనోజ్ కుమార్ మండల తహసీల్దార్లు వ్యవసాయ అధికారులు ఇతర సంబంధిత విభాగాల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తి శిఖరం... భగవాన్ బిర్సా...!

**-అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) బిఎస్ లత**



జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) భగవాన్ బిర్సా 150వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) బిఎస్ లత అనంతరం అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా అని బ్రిటిష్ పాలకులు స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు ప్రజల హక్కుల కోసం పోరాడారు ధర్తీ ఆబా (భూమికి తండ్రి) గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో ఉల్గలన్ పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు భగవాన్ బిర్సా అడవి బిడ్డలు తమ భూమిని తామే సాగు చేసుకునే హక్కు కోసం గిరిజన జాతుల ఆచారాలు సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15వ తేదీని జన జాతీయ గౌరవ దివస్ గా భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి నవంబర్ 15 (వుదయం విలేఖరి) మెట్ పల్లి లోని ఐ క్యూ మైండ్స్ సంస్థలో వివిధ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సర్టిఫికెట్లు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని పేర్కొన్నారు విద్యార్థులు తమ ప్రతిభను మరింత మలచుకుని పెద్ద లక్ష్యాలను చేరుకోవాలని కుటుంబం సమాజం అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు కష్ట పడి పని చేయడమే విజయానికి మూలమంత్రమని యువతకు సందేశం ఇచ్చారు భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న ఐక్యూ మైండ్స్ విద్యార్థులందరికీ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగవంతం చేయాలి

**-కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బీఎస్ లత**



జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవిన్యూ) అన్నారు. శనివారం మల్యాల మండలంలోని కొండగట్టు ముత్యంపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవిన్యూ) మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని ఆవెంటనే వాహనాల నుండి దిగుమతులు అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు ఈ పర్యటనలో డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం 40 లక్షల 4వేల 640 రూపాయల విలువ గల 40 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులతో పాటు మల్లాపూర్ మండలానికి చెందిన 3 లక్షల 98 వేల రూపాయల విలువ గల 20 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ తీగలు తగిలి రెండు నక్కల మృతి



కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) విద్యుత్ తీగలు తగిలి రెండు నక్కలు మృతి చెందాయి వివరాల్లో వెళితే జగిత్యాల జిల్లా మేడిపల్లి కొండాపూర్ గ్రామ శివారులో విద్యుత్ ప్రమాదం వల్ల రెండు నక్కలు మృతి చెందినట్లు గ్రామ ప్రజలు తెలిపారు అడవిలో నక్కలకు సరైన ఆహారం నీరు దొరకక పంట పొలాల్లో మేసేందుకు వచ్చి ఊరు చివరన ఉన్న కుంటలో నీళ్లు తాగేందుకు వచ్చి వెళ్లే సమయంలో నక్కలు పంట పొలాల్లో ఉన్న విద్యుత్ తీగలు తగిలి మృతి వాత పడ్డట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు ఇట్టి విషయాన్ని స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా ఫారెస్ట్ అధికారులు వచ్చి పంచనామా చేపట్టి జిల్లా ఫారెస్ట్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ పొలంలో ఉన్న విద్యుత్ స్తంభం వరి కోసే సమయంలో హార్వెస్టర్ తాకి ఫోన్ కింద పడిపోయింది అట్టి కరెంటు ఫోల్ కు కరెంటు సప్లై లేకపోయినా పక్కనే సప్లై ఉన్న విద్యుత్ వైరకు ఈ వైరు తాకడంతో ఇట్టి ప్రమాదం జరిగినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు

# పద్మజ సేవలు విశిష్టం



జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ సెక్షన్ సహాయకురాలు పద్మజ నిరాధారణకు గురౌతున్న వృద్ధుల కేసుల పరిష్కారంలో విశిష్ట సేవలు అందించారని పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆమె సేవలను కొనియాడారు శనివారం సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యాలయంలో పద్మజ సీనియర్ సహాయకురాలిగా పదోన్నతి పొంది ఎండపల్లి కి బదిలీ అయిన సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఎఫ్ఆర్ఓ కొండయ్య ప్రతినిధులు బ్రహ్మయ్య కరుణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మూడు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

మెట్ పల్లి నవంబర్ 15 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు మెట్పల్లి మండలం వెంకటాపూర్ సమీపంలో మిషిన్ భగీరథ పైప్లైన్ లీకేజీ ఏర్పడిన సందర్భంగా మరమ్మత్తుల కారణంగా మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది కావున 17 11 2025 నుండి 19 11 2025 తేదీలలో కోరుట్ల జగిత్యాల ధర్మపురి నియోజకవర్గ (వెల్కటూర్ ధర్మారం ఎండపల్లి మండలాల్లో మినహాయించి) పరిధిలో ఉన్న గ్రామాలకు మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీరు ఇవ్వలేం కావున గ్రామంలో మున్సిపాలిటీలో ఉన్న బోరు లేదా బావినీరు ఉపయోగించుకొనుటకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగలరని దీనికి అందరూ సహకరించాలని మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ తెలియజేశారు

# నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకై దరఖాస్తు చేసుకోండి

**-అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ.**

జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల లోని దరూర్ క్యాంపులో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో నైట్ వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల అర్బన్ ఎమ్ఈవో చంద్రకళ కోరారు శనివారం విడుదల చేసిన ప్రకటనలో 10 వ తరగతి అర్హత కలిగిన మహిళలు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 17 నుంచి 19 వ తేదీ వరకు తమ దరఖాస్తులను జగిత్యాల కేజీబివిలో అందజేయాలని ఇందులో సెక్యూరిటీ ఏజెన్సీలలో శిక్షణ పొందిన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఎమ్ఈవో చంద్రకళ పేర్కొన్నారు

# పరిసరాల పరిశుభ్రత గంజాయి నిర్మూలన ఆర్థిక అభివృద్ధిపై అవగాహన సదస్సు





జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గం సారంగాపూర్ మండలంలోని నాయకపు గూడెంలో సాంస్కృతిక సారధి కళాకారుల హలో ప్రదర్శన పరిసరాల పరిశుభ్రతపై గంజాయి నిర్మూలనపై అలాగే ఆర్థిక అభివృద్ధిపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సన్నాక సమావేశం

**-సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి..**

**-భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**

**-భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి**

కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశాల మేరకు శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టిసమావేశంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సోషల్ మీడియా ఇంచార్జ్ ల సమావేశానికి మండలం నుండి అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు ఈకార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంధర్ చంద్ర శేఖర్ జీ లు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు ఈకార్యక్రమంలో నరెడ్ల రవి గాందారి శ్రీనివాస్ యాటకర్ల అశోక్ బండ అంజయ్య





ఆరే శివ నారాయణ సునీల్ ప్రసాద్ కిషోర్ రాజేష్ కమలాకర్ రాజాం లింగమూర్తి బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# బీహార్ లో బీజేపీ భారీ విజయం

**-కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు బీజేపీ శ్రేణుల సంబరాలు**



కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బీహార్ లో వెలువడిన ఫలితాలు బీజేపీ విజయం ఢంకా మోగించిన సందర్భంగా శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతలు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణి చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ బీహార్లో బీజేపీ కీ విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు బిజెపి వివిధ హెూదాల నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతునతెలుపుతున్నామన్నారు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తున్న తరుణంలో బీహార్ ప్రజలు బీజేపీ నీ గెలిపించుకోవడం పట్ల హార్షం వ్యక్తం చేశారు రాబోవు రోజుల్లో భారత్ మొత్తం కాషాయమయం అవుతుందని సంతోషం వ్యక్తం చేసారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి గాందారి శ్రీనివాస్ నరెడ్ల రవి ఆరే శివ యాటకర్ల అశోక్ బండ అంజయ్య నారాయణ ప్రణీత్ సునీల్ ప్రసాద్ కిషోర్ కమలాకర్ తిరుపతి రాము రాజేష్ భూమేష్ సాయిరెడ్డి జెలందర్ నాగేష్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడలని ప్రభుత్వ విభాగాల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం కాకుండా త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు తూకం వేసిన వెంటనే ధాన్యాన్ని వాహనాల్లో లోడ్ చేయాలని రైతులు ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు తేమ శాతం రేట్లు చెల్లింపుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు రైతు సంక్షేమమే దేశ భవిష్యత్తు అని



అన్ని కొనుగోలు కేంద్రాల్లో తక్షణ స్పందనతో సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వన తరపున పుష్పలత నర్సయ్య డైరెక్టర్లు నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు ప్రభుత్వం ఆసరా




జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) వృద్ధ తల్లిదండ్రుల పోషణ సంక్షేమ చట్టం ద్వారా వృద్ధులకు ప్రభుత్వం ఆసరాగా ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు శనివారం గాయత్రి అనాధ వృద్ధాశ్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా తల్లిదండ్రుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం పై అవగాహన సదస్సు వృద్ధులకు క్రీడా పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా వృద్ధులకు చదరంగం పచ్చీసు క్యారం బోర్డు పోటీలను పెట్టి విజేత లకు బహుమతులు అందజేశారు అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులైన తల్లిదండ్రులను నిరాదారిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారన్నారు మోసంతో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు సంక్షేమ శాఖ సుపరెండెంట్ చంద్రమోహన్ ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య వివిధ సంఘాల ప్రతినిధులు బ్రహ్మయ్య రాజ్ గోపాల్ చారి రోహిణి కరుణ తదితరులు పాల్గొన్నారు

# చిన్న తరహా నీటి వనరుల గురించి పక్కాగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల నవంబర్ 15 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు 7న చిన్న తరహా నీటి వనరుల గణన 2023 – 24 రెండవ జలాశయముల గణనపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సంఘ సమావేశం నిర్వహించారు ఇట్టి సమన్వయ సమీక్ష సమావేశానికి అదన కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత అధ్యక్షత వహించి ఇట్టి సమన్వయ సంఘ సమావేశం ఉద్దేశాన్ని సభ్యులందరికీ విశదీకరించవలసిందిగా ముఖ్య ప్రణాళిక అధికారి గుగ్గిల సత్యం ను ఆదేశించారు ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న తరహా నీటి వనరుల గణన 2000 హెక్టార్ల లోపు లేదా 4942 హెక్టార్ల లోపు ఆయకట్టు గల వనరుల ఘనంగా చేయడం జరుగుతుందని తెలిపారు మొదటి గణన 1986 87 ఆధార సంవత్సరముగా గణన చేయడం జరుగుతుందని ప్రస్తుత గణన ఏడవది అని ఆయన తెలిపారు ఈ ఘననకు 2023 24 సంవత్సరమునకు ఆధారితంగా తీసుకోవడం జరిగిందన్నారు ఈ గణనతో పాటు రెండవ జలాశములు గణన స్ప్రింగ్ సెన్సస్ ఒకటవ సెన్సస్ ఆఫ్ మేనేజర్ మీడియం ఇరిగేషన్ ఎం ఎం ఐ పథకాలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు ఈ ఘననకు 2023 24 సంవత్సరం జూన్ 34 కి అన్ని గ్రామాలలో ఉ న్న భూగర్భ జల వనరులు ఉపరితల నీటి పథకాల యొక్క పూర్తి వివరములు సేకరించడం జరుగుతుందన్నారు ఏడవ చిన్న తరహా సాగునీటి వనరుల గణన రెండవ జలాశయముల గణన ఎలాంటి పేపర్ను ఉపయోగించకుండా స్మార్ట్ఫోన్ లోని యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించబడతాయని డేటా ఎంట్రీ స్క్రూటీని తదితర ప్రక్రియలన్నీ మొబైల్ యాప్ ద్వారానే జరుగుతాయన్నారు ఏడవ చిన్న తరహా సాగునీటి వనరుల గణన రెండవ జలాశయములు గణన కోసం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గ్రామ పాలన అధికారులు డిఆర్డిఓ లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఫీల్డ్ టెక్నీషియన్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఏఈఓ లు ఎన్యుమరేటర్లు లుగా ఏ ఈ ఇరిగేషన్ మండల ప్రణాళిక గణాంక అధికారులు పర్యవేక్షకులుగా తీసుకొని గణన పూర్తి చేయాలని తెలిపారు అనంతరం అదరపు కలెక్టర్ బిఎస్ లతా మాట్లాడుతూ ఈ గణన చాలా సున్నితమైనదని మండల స్థాయిలో ఘనంగా చేసి గ్రామ పాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఏఈఓ లకు గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ టెక్నీషియన్లకు శిక్షణ తరగతులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు ఇట్టి గణన ఈనెల 30వ తేదీ వరకు పూర్తి చేయవలసిందిగా సంబంధిత ఎన్యుమరేటర్ లను సమన్వయ పరచుటకు సభ్యులకు సూచించారు అందరూ సమన్వయ సంఘం సభ్యులకు తమ శాఖలకు చెందిన పూర్తి సమాచారము ముఖ్య ప్రణాళిక అధికారి కి పంపించాలని ఆదేశించారు ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ చిన్న తరహా నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్ జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి పంచాయతీరాజ్ ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో పని చేస్తున్న గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిప్పాన్ పెయింట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా శరద్ మల్హోత్రా నియామకం



న్యూ ఢిల్లీ, నవంబర్ 15(వుదయం ప్రతినిధి):జపాన్‌కు చెందిన నిప్పాన్ పెయింట్ హోల్డింగ్స్ యొక్క అనుబంధ సంస్థ అయిన నిపీసీ యెన్ ఐ పి ఎస్ ఈ ఏ గ్రూప్, శరద్ మల్హోత్రాను నిప్పాన్ పెయింట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్గా నియమించినట్లు ప్రకటించింది. ఈ నియామకం డిసెంబర్ 1, 2025 నుండి అమల్లోకి వస్తుంది. మల్హోత్రా, ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్ జాన్ టాన్ స్థానాన్ని చేపట్టనున్నారు. గ్రూప్ సీఈఓ వీ సియూ కిమ్ గారికి నివేదించనున్నారు. ఈ పదవిని చేపట్టిన తొలి భారతీయుడిగా మల్హోత్రా నిలిచారు. జపాన్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన నిప్పాన్ పెయింట్, ఆదాయ పరంగా ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద పెయింట్ కంపెనీ, అలాగే ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో నంబర్ 1 పెయింట్స్ కోటింగ్స్ సంస్థ. భారత మార్కెట్‌ను వ్యూహాత్మకంగా కీలకంగా భావిస్తున్న నిప్పాన్ పెయింట్, దీర్ఘకాల వృద్ధి బలమైన స్థానాన్ని ఏర్పరచుకునే ప్రయత్నంలో భాగంగా ఈ నియామకం చేసింది. మల్హోత్రా నిప్పాన్ పెయింట్‌లో 15 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారు. ఆయన సంస్థలో ఆటోమోటివ్ రీఫినిష్, వుడ్ కోటింగ్స్ మరియు లైట్ ఇండస్ట్రియల్ కోటింగ్స్ విభాగాలను భారతదేశంలో పునాది నుండి నిర్మించారు. కంపెనీ బోర్డులో డైరెక్టర్‌గా ఉన్న ఆయన, ఇటీవల నిప్పాన్ పెయింట్ పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్స్ ఇతర కొత్త విభాగాల్లోకి విస్తరించిన వార్తల్లో నిలిచారు. నియామకం పై మాట్లాడుతూ, నిప్పాన్ పెయింట్ హోల్డింగ్స్ కో–ప్రెసిడెంట్ గ్రూప్ సీఈఓ వీ సియూ కిమ్ ఈ కీలక నాయకత్వ స్థానానికి శరద్ మల్హోత్రాను నియమించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. శరద్, ఇండియాలో ఉండి కూడా, మా ఆటో రీఫినిష్ వ్యాపారాన్ని గ్లోబల్ స్థాయిలో విజయవంతంగా నడిపించారు. ఆయన ఫలితాలను సాధించే సామర్థ్యం, వ్యాపారంపై లోతైన అవగాహన, మరియు అద్భుతత పట్ల అంకితభావం భారతీయ కార్యకలాపాలను తదుపరి వృద్ధి దశకు తీసుకెళ్లడానికి ఆయనను సరైన నాయకుడిగా నిలిపాయి అన్నారు

# మేడారం, కొమురవెల్లి జాతరలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించాలి

**–కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారి కళ్యాణ జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం**



సిద్దిపేట, 15 నవంబర్ (వుదయం ప్రతినిధి): శనివారం కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారి కళ్యాణ జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హైమావతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కొమురవెల్లి నందు తేదీ 14 డిసెంబర్ 2025 ఆదివారం రోజున ఉదయం 10:45 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం నిర్వహించబడి 18 జనవరి 2026 నుండి 16 మార్చి 2026 వరకు ప్రతి ఆదివారం మరియు బుధవారంలలో జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జాతరకు జిల్లా నుండే కాకుండా హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కాబట్టి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత శాఖలకు సమన్వయంతో ముందస్తు ఏర్పాటు చేయాలని, జాతర జరిగినన్ని రోజులు శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.ఈసారి మేడారం జాతర కూడా ఉన్నందున అక్కడికి వెళ్లే భక్తులు లేదా అక్కడి నుండి దర్శనం చేసుకొని వచ్చే భక్తులు మల్లన్న దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నదని ఎలాంటి అంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి మానిటరింగ్ చేయాలని, పార్కింగ్, బ్యారికెడింగ్ చేసి భక్తుల రద్దీని కంట్రోల్ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్ లో మైకుల ద్వారా అవసరమైన విషయాలను అనౌన్స్ చేయాలని, లడ్డు కౌంటర్ లను మరింత పెంచి భక్తులు ఒకే చోట గుమి కాకుండా చూడాలని, భక్తుల క్యూ లైన్ ను సరిగా మైంటైన్ చేయాలని, దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదానం సమయంలో రద్దీ కలుగకుండా వివిధ ప్రాంతాలలో అన్నదానం చేయాలని, విధులు నిర్వహించే సిబ్బందికి భోజన వసతి ఎక్కడికక్కడే ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్ ద్వారా నిర్మాణంలో ఉన్న వివిధ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, విద్యుత్ సమస్యలు ఎదురుకాకుండా మరియు ప్రమాదాలు జరగకుండా విద్యుత్ లైన్లను ముందస్తుగా సరి చేసుకోవాలని, అదనంగా అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను సమకూర్చాలని అన్నారు. భక్తులకు అత్యవసర వైద్య సేవలతో పాటు సాధారణ వైద్య సేవలు అందించుటకు మెడికల్ క్యాంప్ లను ఏర్పాటుచేసి వైద్య సిబ్బందిని 3 షిఫ్ట్ లలో 24 గంటలు అందుబాటులో ఉంచాలని, అవసరమైన మందులను, అంబులెన్స్ ను అందుబాటులో ఉ ంచుకోవాలని అన్నారు. జాతర జరిగే అన్ని రోజులు పారిశుద్ధ్యం అతి ముఖ్యమైనదని అవసరమైన సంఖ్యలో సానిటేషన్ సిబ్బందిని నియమించుకొని మూడు షిఫ్టులలో శానిటేషన్ కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని, త్రాగునీరు సమస్య రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మద్యం అమ్మకాలు జరుగకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య కాకుండా ఆర్టీసీ బస్సులను రూట్ల వారీగా నడపాలని, నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని, అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డీసీపీ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీబీ సదానందం, ఆలయ ఈవో వెంకటేశ్వర్, కొమురవెల్లి సిఐ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ధన్ రాజ్, డిపిఓ విజయ్ కుమార్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, టీజీఎస్ఆర్టిసి, ఆర్ అండ్ బి, అగ్నిమాపక మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

**–నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, నవంబర్ 15,(వుదయం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ వాసులు పవన్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/– ల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరి చేయించారు. రూ 2,50,000/– ( రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సి ఎం అర్ ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాలను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పవన్ కుమార్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. నిజాంపేట్ ప్రగతి నగర్ వాసులు తొండిపు సతీష్ శ్రవణ్ కు రూ.60,000/–, దేవేందర్ నగర్ వాసులు కూతురు నిర్మల కు రూ.60,000/–, 131 డివిజన్ చింతల్ వాసులు కే శేషగిరిరావు కు రూ.50,000/–, వల్లభాయ్ నగర్ వాసులు కుమ్మరత్నం కు రూ 60,000/– , 129 డివిజన్ సూరారం శివాలయం నగర్ వాసులు నక్క సుశీల కు రూ 32,500/–, 125 డివిజన్ చంద్రగిరి నగర్ వాసులు మహమ్మద్ హమీద్ కు రూ. 53,500/–, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి వాసులు సురకంటి ప్రభాకర్ కు రూ 60,000/– సి ఎం అర్ ఎఫ్ –మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి (గోపాల్) పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, పెరిక శివ, ఎండి జాకీర్ , సంతోష్ ముదిరాజ్, రాజి రెడ్డి, ప్రవీణ్ (లడ్డు), భాస్కర్ రెడ్డి, గురువ రెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ నిజాంపేట్ కమిషనర్ ను బదిలీ చేయాలి

**–నిజాంపేట్ జెయింట్ యాక్షన్ కమిటీ**



కుత్బుల్లాపూర్, నవంబర్ 15,(వుదయం ప్రతినిధి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత గ్రేడ్ 3వ స్థాయి కమిషనర్ మౌలిక వసతుల కల్పనలో విఫలం, అవినీతి అక్రమాలు బంధువర్గ ప్రీతి, పారిశుద్ధ్యం డంపింగ్ యార్డ్, సివిల్ వర్క్, టౌన్ ప్లానింగ్, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ప్రజలతో సంబంధాలు ఫిర్యాదులపై ఉదాసీనత, పార్కులు రోడ్ల ఆక్రమణలు వంటి అంశాల్లో విఫలమైన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీని బదిలీ చేసి గ్రూప్ వన్ ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమించి,నిజాంపేట్ కార్పొరేషన్ ను కాపాడాలని నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ధర్నా చేసి ప్రగతి నగర్ సెంటర్ లోని మూడు కోతులకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి,రామచంద్ర నాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, ఆంజనేయులు, చందు, అరుణ్ రావు, నర్సింగ్, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, మాధవరావు, శ్రీనివాస్,ఈశ్వర్ రెడ్డి, రాజు, హనుమయ్య, వీహెచ్పీ నేత వెంకటేష్, రామకృష్ణారెడ్డి, నరేష్ గుప్తా, లానా, నరోతం రెడ్డి, పాండు, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, వినోద్ నాయక్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీలో.. యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు

**–సీనియర్ విద్యార్థులతో చర్చించిన.. డి ఎస్ పి పి. వెంకటేశ్వర్లు**

**–తల్లిదండ్రుల ఆశలు నిలబెట్టాలని పిలుపు**



మహబూబ్ నగర్, నవంబర్15 (వుదయం ప్రతినీధి): మహబూబ్ నగర్ జిల్లా ప్రజా భద్రత పోలీసు బాధ్యత క్రమంలో భాగంగా జిల్లా ఎస్పి డి. జానకి ఆదేశాలతో మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమూరు యూనివర్సిటీ సమావేశ మందిరంలో యాంటీ ర్యాగింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో విస్తృతంగా చర్చించారు. సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి %ఋూ% వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ర్యాగింగ్ సరదా కాదు ౧ నేరం. మీ కెరీర్, భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే పని చేయకండని. తెలియజేశారు.తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టాలి'' అని సూచించారు. కళాశాలలో పరస్పర గౌరవం, స్నేహపూర్వక వాతావరణం నెలకొనాలని పిలుపునిచ్చారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు %ఋూ% ర్యాగింగ్ జరుగుతున్నట్లు తెలిసినా, మీరు ఇబ్బంది పడుతున్నా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, అధ్యాపకులు లేదా 'డయల్ 100'కు సమాచారం ఇవ్వండి. భయపడాల్సిన అవసరం లేదు,అని భరోసా కల్పించారు.బాధితుల గోప్యత పూర్తిగా రక్షించబడుతుందని, ర్యాగింగ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, భవిష్యత్తు అవకాశాలపై కూడా ప్రభావం ఉంటుందని, .పోలీసులు%–%కళాశాల యాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ బృందం, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, సురక్ష కళాబృందం, %ూఎజు% టీమ్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కొనేందుకు స్వీయ రక్షణ పాటించాలి



మందమర్రి,నవంబర్ 15 ( వుదయం విలేకరి ) :మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ క్యాంప్ ఫర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవగాహన శిక్షణ శిబిరానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం అధ్యక్షత వహించగా పర్సనల్ డివై జియం అశోక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 15 నుండి 17 వరకు నిర్వహించబోయే స్కౌట్స్ అండ్ గైడ్స్ విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. చిన్న వయసు నుండి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో శిక్షణ పొందడం వల్ల క్రమశిక్షణ సేవాభావం ఆత్మరక్షణ అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. అనుకోని విపత్తుల సంభవించినప్పుడు ప్రమాదంలో ఉన్న వారిని రక్షించేందుకు సిద్ధపడే ముందు విద్యార్థులకు ఆత్మ రక్షణ సూత్రాలు, రక్షించాల్సిన విధులపై అవగాహన సూచనలు మూడు రోజులపాటు నిర్వహించబోయే శిక్షణ శిబిరంలో తెలియజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ లీడర్ వెంకటస్వామి, సింగరేణి హై స్కూల్ పిటి (గొలేటి) భాస్కర్, ఇన్చార్జి ఏ.శ్రీనివాస్, పిఆర్ఓ దయాకర్, స్కౌట్ గైడ్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత



బెజ్జూర్ నవంబర్ 15 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణం ఇండస్ట్రియల్ కాలనీకి చెందిన బోమనపల్లి నరసయ్య తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడం జరిగింది. టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్ ను ట్రేస్ చేసి శనివారం రోజు స్టేషన్లో బాదితుడికి ఎస్ఐ లక్ష్మన్ ద్వారా అందజేయడం జరిగింది. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసి పోలీసులకు తెలపాలని కోరారు.